# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 329 పేజీలు - 6 శనివారం 19 అక్టోబర్ 2024

## కమీషన్ల కక్కుర్తి దారుల విమర్శలకు విలువ లేదు : ఎంపి చామల



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 18 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే మూసీపై భారాస విష ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం కమీషన్లకు అలవాటు పడినవారు అలానే ఆలోచిస్తున్నారని వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో భారాస రూ. 7లక్షల కోట్ల అప్పు చేసిందని.. ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. మూసీ సుందరీకరణపై వాస్తవాలను కప్పిపుచ్చి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు భారాస నేతలు సమాధానం ఇవ్వడం లేదన్నారు.

### స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్

# భారీ విరాళం



- వందకోట్ల చెక్కును స్వయంగా అందించిన ఆదానీ
- హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను కలిసి అందచేత

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 18 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ. 100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివరాలు 2లో

## 20న వారణాసిలో ప్రధాని పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**తొలి అక్షరం/వారణాసి,అక్టోబర్ 18 :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 20న తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించనున్నారు. సుమారు ఆరు గంటలపాటు కాశీలోనే బస చేయనున్నారు. ఉత్తరాదిన పెద్ద పండుగగా జరుపుకునే దీపావళి పర్వదినానికి కొద్ది రోజుల ముందే వారణాసితో సహా దేశవ్యాప్తంగా రూ. 3,254.03 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లను చేపట్టనున్నారు. రూ. 380.13 కోట్లతో 15 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, రూ. 2,874.17 కోట్లతో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ సిగ్రా స్పోర్ట్స్ స్టేడియంలో బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచే దేశంలోని 6 విమానాశ్రయాలను అభివృద్ధి చేసే ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. బాగ్‌డోగ్రా (బెంగాల్), దర్భంగా (బీహార్), ఆగ్రా (యూపీ) విమానాశ్రయాల్లో కొత్త సివిల్ ఎన్‌క్లేవ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. వాటి అంచనా వ్యయం రూ. 3,041 కోట్లు. ఇది కాకుండా, రేవా ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, మా మహామాయ ఎయిర్‌పోర్ట్ అంబికాపూర్‌లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, సర్సావా ఎయిర్‌పోర్ట్‌లో సివిల్ ఎన్‌క్లేవ్ నిర్మాణ ప్రాజెక్టులను ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. వీటి కోసం రూ. 255.18 కోట్లు ఖర్చు చేయనున్నారు.




## అపరిచితుడిలా మాట్లాడుతున్న రేవంత్

- మూసీపై రోజుకో మాటతో ప్రజల్లో గందరగోళం
- మూసీని మురికికూపంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- మూసీలో వరదలు వచ్చినా..నీళ్లునిలిచే ప్రసక్తే లేదు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 18 :** మూసీ సుందరీక రణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో మాట మాట్లాడుతూ.. అపరిచితుడిలాగా మారిపోయాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మూసీ సుందరీకరణ చేస్తాం అని మొట్టమొదట చెప్పిందే రేవంత్ రెడ్డి.. కానీ నిన్న ప్రెస్ మీట్లో అసలు సుందరీకరణ మాట ఎక్కడి నుంచి వచ్చిందని అంటున్నాడని కేటీఆర్ ÷ర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో మూసీపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఒక రోజు సుందరీకరణ అంటాడు.. మరొక రోజు ప్రక్షాళన అంటాడు.. మరో రోజు పునరుజ్జీవం అంటాడు

వివరాలు 2లో

## పలు యూనివర్సిటీలకు విసిల నియామకం

- ఓయూ విసిగా ఎం కుమార్ • తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు • ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 18 :** తెలం గాణలో పలు యూనివర్శిటీలకు కొత్త వైస్ చాన్సలర్స్ లను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 21తో విసిల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం అన్ని యూని వర్శిటీలకు ఇన్‌చార్జ్ విసిలుగా ఐఎఎస్‌లు వ్యవహరి స్తున్నారు. బాసర ట్రిపుల్ ఐటి, మహిళా

వివరాలు 2లో




## యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

- సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్
- వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్
- సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 18 :** తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు రాష్ట్ర హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది . గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ - 1 అభ్యర్థుల రిట్ అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. దీంతో ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు అధికారులు విధించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది గుమికూడరాదని హెచ్చరించారు.ఇదిలాఉంటే.. తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి తమ న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు. సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థులంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లో ఇప్పటికే పోలీసులు దాడులు చేస్తున్నారని గ్రూప్ 1 అభ్యర్థులు వాపోయారు. గ్రూప్ 1 చదివే విద్యార్థులపై దాడులు చేస్తూ.. పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ 2.0 ఉద్యమాన్ని మళ్లీ చూస్తారంటూ రేవంత్ సర్కార్‌ను విద్యార్థులు హెచ్చరించారు. జీవో 29 గ్రూప్ 1 విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సీఎం మొండిగా ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ చెప్తుంటే, రేవంత్ రెడ్డేమో ఆ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో

వివరాలు 2లో

## రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు

- హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/కరీంనగర్,అక్టోబర్ 18 :** సిఎం రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు. .హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త పడాలి..అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను పదవి నుంచి దింపేందుకు కాంగ్రెస్‌లోని కొందరు మంత్రులు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పీఠం నుంచి దించాలని కాంగ్రెస్ మంత్రులు చూస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని బండి సంజయ్ అన్నారు. జనంలో రేవంత్‌కు వ్యతిరేకత

వివరాలు 2లో

## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

- కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం
- ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు




## ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి



## రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహారిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని.. పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు. విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు. 'రాత్రంతా లాటీ చేస్తారా, మీకు కేసీఆర్‌కు తేడా ఏంటీ' అని బండి సంజయ్ ప్రశ్నించారు.15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి..60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటారా.. ఇంతకంటే సిగ్గు ఉంటుందా.. కేసీఆర్ దారిలోనే మీరూ వెళ్తారా.. కేసీఆర్, రేవంత్ రెడ్డి దొందూ దొందే..మాజీ మంత్రి కేటీఆర్‌కు కొంచెమన్నా సిగ్గుందా.. గ్రూప్-1 ఉద్యోగులకు బ్రాండ్ అంబాసిడర్ లాగా ఫోజ్ ఇస్తున్నావా. 30 లక్షల నిరుద్యోగుల ఉసురు కేసీఆర్‌కే తగులుతుంది. కేసీఆర్, కేటీఆర్‌లను ఎవరూ నమ్మరు. నేనూ అశోక్ నగర్‌కు వెళ్తా. నిరుద్యోగుల కంటే నాకు కేంద్ర మంత్రి పదవి ఎక్కువ కాదు' అని బండి సంజయ్ అన్నారు.

## యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ జీవో 55 తెచ్చారని.. గ్రూప్ 1 లో రిజర్వేషన్లు అమలు అయ్యేలా తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 29 తీసుకొచ్చారని.. దీని వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

**- కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం**

**- ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 18:** సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురాను న్నారు. ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

**- మూసీ సుందరీకరణపై కిషన్ రెడ్డి వ్యాఖ్య**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 18 :** డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకుండా మూసీ సుందరీకరణ జరగదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని 30 శాతం జనాభా హైదరాబాద్‌లోనే ఉందన్నారు. మూసీ సుందరీకరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని స్పష్టంచేశారు. ఇప్పుడున్న మూసీకి రెండువైపులా రిటైనింగ్ వాల్‌ను నిర్మించి అభివృద్ధి చేయవచ్చని సూచించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పేదల ఇళ్లను కూల్చవద్దని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ ఎక్స్ రోడ్‌లో స్థానిక ఎమ్మెల్యే గోపాల్‌తో కలిపి సేవరేజ్ లైన్‌ను కిషన్ రెడ్డి ప్రారంభించారు. 'మూసీ సుందరీకరణ పనులు చేయండి.. మూసీ పక్కన ముఖ్యమంత్రి ఇల్లు కట్టండి' మాకేమీ అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు.

# మీరా సంగీత మండలి ఆహ్వానం


**- సితార్ పండిట్ గుమ్మడి జనార్దన్ 75వ జన్మదిన వేడుకలు**

**- ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**

**- ఎందరో మహానుభావులు,కళాకారుల సమక్షంలో ఆవిర్భవించిన మీరా సంగీత మండలి**

**- వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్18:** ఈ నెల 20న మీరా సంగీత మండలి వేడుకలలో భాగంగా సితార్ వాద్య నిపుణులు పండిట్ గుమ్మడి జనార్ధన్ 75వ జన్మదిన వేడుకలను హన్మకొండ పట్టణ కేంద్రంలోని బాలసముద్రం లోని సామ జగన్మోహన్ రెడ్డి హాల్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు మీరా సంగీత మండలి వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1984 సంవత్సరంలో మీరా సంగీత మండలి ఆవిర్భావం జరిగిందని అన్నారు.నాటి నుండి నేటివరకు ఎందరో మహానుభావులైన సంగీత ప్రియులు, కళాకారుల సమక్షంలో ఆవిర్భవించిన మీరా సంగీత మండలి దినదినాభివృద్ధి చెంది ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని మారుమూల పల్లెలో,పట్టణాల్లో మట్టిలో మాణిక్యాల్లా దాగి ఉన్న కవులు,రచయితలు,సంగీత, నృత్య, రంగస్థల కళాకారుల ప్రతిభ,సేవలను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ మీరా సంగీత మండలి ముందుగు సాగుతుందని తెలిపారు.ఎందరో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ప్రపంచ ప్రఖ్యాత వైలన్ కళాకారులు బనారస్ హిందూ యూనివర్సిటీ డీన్ రాజం,హరిప్రసాద్ చౌరాసియా,ప్రఖ్యాత వేణుగాన విద్వాన్సులు, బాలమురళీకృష్ణ, ఎస్పి.బాలసుబ్రమణ్యం, మాధవపెద్ది సత్యం, రామకృష్ణ,ఆనంద్ లాంటి సిని గాయకులు, ప్రముఖ కూచిపూడి ఉద్దండురాలు శోభా నాయుడు లాంటి అనేక మంది ప్రఖ్యాత కళాకారులను వరంగల్ ప్రజలకు పరిచయం చేసిన ఘనత మీరా సంగీత మండలికి దక్కుతుందని కొనియాడారు.కళాకారులతో కచేరీలు నిర్వహించి వరంగల్ వాసుల ప్రశంసలందుకోవడమే కాక స్థానికులను ప్రోత్సహించి కళాకారులుగా తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషించిందని అన్నారు.మీరా సంగీత మండలి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులతో కలిసి శాస్త్రీయ సంగీత గొప్పతనాన్ని అందరికి తెలియపరిచే విధంగా గణనీయమైన కృషి చేయడం జరిగిందని చెప్పడంలో అధ్యక్షునిగా గర్వపడుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రధాన కారణం మీ అందరి అండదండలు, ఆశీస్సులు అదేవిధంగా మీరా కార్యవర్గ సభ్యుల కృషి కారణమని అన్నారు. మీరా కుటుంబ సభ్యుడు,సితార్ విద్వాన్సులు, సంగీత కళాశాల విశ్రాంత మాజీ ప్రధానఉపాధ్యాయులు, వరంగల్ గొప్పతనాన్ని నలుమూలల చాటి ఎన్నో పురస్కారాలు అందుకున్న మా పండిట్ గుమ్మడి జనార్ధన్ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి అమృతోత్సవం, మీరా సంగీతోత్సవలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రామానికి మీ అందరికి మీరా పక్షాన అధ్యక్షునిగా మా హృదయ పూర్వక ఆహ్వానం తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.తమ కార్యవర్గాన్ని మరింత ఉత్సాహంగా కాళామతల్లికి సేవ చేసే స్ఫూర్తినివ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు పీవీ రావు అన్నారు. అందరూ తమ విలువైన సమయాన్ని మీరా కొరకు కేటాయించి పాల్గొన్న కళాకారులను ఆశీర్వదించి, పండిట్ జనార్దన్ కి శుభాకాంక్షలు అందచేయాలని పీవీ రావు కోరారు.

# స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ భారీ విరాళం

(మొదటి పేజీ తరువాయి)

యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. దీనికి మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం దీనికోసం వందకోట్లు కేటాయించింది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ నేతృత్వంలో ఓ ప్రతినిధులు బృందం శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుంది. తెలంగాణలో స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి రూ. 100 కోట్లను విరాళంగా ఇచ్చారు. దానికి సంబంధించిన చెక్కును అదానీ సిఎం రేవంత్ రెడ్డికి స్వయంగా అందజేశారు.లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్ అడ్మిషన్ పక్రియ పూర్తైంది. టీచింగ్ సైతం నడుస్తోంది. ఈ సందర్భాంగా తెలంగాణ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'అదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ శ్రీ గౌతమ్ అదాని గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారు.' అని ముఖ్యమంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.

# అపరిచితుడిలా మాట్లాడుతున్న రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ అనే మాట మొట్టమొదటు వాడింది రేవంత్ రెడ్డి. గోపన్‌పల్లిలో మాట్లాడుతూ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పారు. కానీ ఇవాళ ఆయన ఒక అపరిచితుడిలా మారారు. ఆయన నోట్లో నుంచి అబద్దాలు వస్తున్నాయి. లక్షన్నర కోట్లు ఎవరు అన్నారని అంటుండు. నల్లగొండకు మంచినీళ్లు ఇస్తుంటే మీకు మనసున పడుతలేదా అంటున్నాడు. నల్లగొండ జిల్లా ప్రజలను రెచ్చగొడుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళన ఇష్టం లేదని మీరంటే ఖర్చు పెట్టిన రూ. 140 కోట్లు నా ఆస్తి అమ్మైన కడుతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రేవంత్ రెడ్డి అఫిడవిట్‌లో ఏమో రూ. 30 కోట్లే తన ఆస్తి అని చూపించాడు. మరి రూ. 140 కోట్లు తమ్ముడి స్వచ్ బయో కంపెనీ నుండి తేస్తాడా, బావమరిది అమృత్ కంపెనీ నుండి అమృతం ఏమైనా జుర్రుతాడా? అని కేటీఆర్ విమర్శించారు. మూసీ మురికి కూపంగా మారిందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా.. మూసీని మురికి కూపంగా మార్చింది కచ్చితంగా గత పాలకులే.. అందులో సింహభాగం కాంగ్రెస్ ప్రభుత్వానిది అయితే.. కొద్దిభాగం టీడీపీ ప్రభుత్వానికి కూడా దక్కుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మూసీ స్టోరీ ఏంటని ఆలోచిస్తే.. మూసీ నది కృష్ణానదికి ఉపనది. పైన అనంతగిరి కొండల్లో ముచ్‌కుంద వద్ద మూసీ ఉద్భవించింది. 267 కి.మీ. ప్రయాణం చేసి హైదరాబాద్ నగరం మీదుగా వాడపల్లి వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. 1591లో కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని మూసీ తీరాన నిర్మించారు. రెండు నదులుగా మూసా ఈసాగా ప్రారంభమై.. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద మూసీ నదిగా ఏర్పడుతాయి. గతంలో ఈ నదిని ముచ్‌కుంద అని కూడా పిలిచేవారు. 1908లో మూసీలో ఒక భయంకరమైన వరద వచ్చింది. కుంభవృష్టి లాంటి వర్షం పడడం కారణంగా అతి పెద్ద వరద సంభవించి 15 వేల మంది మరణించారు. చాలా మంది ఇబ్బంది పడ్డారు. నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాద్ ప్రజలను వరద నుంచి కాపాడాలని చెప్పి.. నాటి ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిచి చర్చించారు. ఇది ప్రకృతి ప్రసాది ంచిన వరంగా చెప్పొచ్చు. వరద వేగంగా కిందకు జాలువారు తుంది. రెండోది గతంలో ఉన్న ఎంసీహెచ్, 2007-08లో ఏర్పడ్డ జీహెచ్‌ఎంసీ కానీ.. ఈ పరిధి తీసుకుంటే 90 శాతం రెయిన్ వాటర్, 90 శాతం సీవరేజ్ కానీ గ్రావిటీ ద్వారా మూసీలోకి వస్తుంది. 54 ప్రధాన నాలాలు ఉన్నాయి. అవన్నీ కూడా 90 శాతానికి పైగా గ్రావిటీ రూపంలో ఉన్నాయి. నాచారం, జీడిమెట్ల, బాలానగర్, మల్లాపూర్ నుంచి కొన్ని వ్యర్థాలు 90 శాతానికి పైగా మూసీలో కలుస్తున్నాయి. మూసీలో ఒక్క చుక్క నీరు వదిలినా నిల్వదు.. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తినా జరజర నీరు కిందకు పోతోంది. అలా మోక్షగుండం విశ్వేశ్వరయ్య రిజర్వా యర్లను ప్లాన్ చేశారు. ఎలాంటి ఉపద్రవం లేకుండా బ్యాల్సెని ంగ్‌గా రూపొందించారు. ప్రాణ నష్టం లేకుండా కాపాడుకోవచ్చు అని చాలా ముందు చూపుతో మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఈ రెండు రిజర్వాయర్లను కట్టించారని కేటీఆర్ గుర్తు చేశా రు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రిపోర్టు తెప్పించుకున్నాం. మూసీ మురికికూపంగా మారింది. బీవోడీ, సీవోడీ ఈ రెండింటిలో కూడా మూసీ ప్రమాద భరితమైన స్థాయిలో ఉందని రిపోర్టులో చెప్పారు. 2016 దాకా మున్సిపల్ మినిస్టర్‌గా కేసీఆర్ ఉన్నారు. ఆ తర్వాత నేను మున్సి పల్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాను. కేసీఆర్ మార్గదర్శ కత్వంలో అక్కడ ఉండే పరిస్థితులను అధ్యయనం చేసి పునరుజ్జీ వం, సుందరీకరణ చేసే విధంగా సంకల్పించాం అని కేటీఆర్ తెలిపారు.

## పలు యూనివర్సిటీలకు విసిల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్శిటీ మినహా రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన 10 యూని వర్శిటీలకు తెలంగాణ ప్రభుత్వం గతంలో సెర్చ్ కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దరఖాస్తులను పరిశీలించి ఒక్కో యూనివర్శిటీకి ముగ్గురి పేర్లను గవర్నర్‌కి సిఫారసు చేస్తాయి. పది విసి పోస్టులకు 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా నియమితులై విసిల్లో అనుభవం, కులాలను పరిగణనలోకి తీసుకున్నట్లు అర్థం అవుతోంది. ఇందులో పాలమూరు యూనివర్శిటీ విసిగా జి.ఎస్. శ్రీనివాస్, కాకతీయ యూనివర్శిటీ విసిగా ప్రతాప్ రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ విసిగా ఎం. కుమార్, శాతవాహన వర్శిటీ విసిగా ఉమేష్ కుమార్ తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు, మహాత్మాగాంధీ వర్శిటీ విసిగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్శిటీ విసిగా యాదగిరి రావు, జయశంకర్ వర్శిటీ విసిగా జానయ్య,శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టీకల్చర్ వర్శిటీ విసిగా రాజిరెడ్డిలు నియమితులయ్యారు. ప్రభుత్వ సూచనలతో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. తెలంగాణలో చాలా కాలంగా వీసీల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. దాదాపు ఏడాదిన్నర కాలంగా వీసీలు లేకుండా పోయారు. అంతేకాదు ఇన్‌చార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్‌లను నియమించినప్పటికీ వర్సిటీలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. వీసీలు లేక అనేక యూనివర్సిటీల్లో పాలన గాడి తప్పినట్లైంది. పలు వర్సిటీల్లో అక్రమాలు జరిగాయని కూడా ఆరోపణలు వచ్చాయి. సరైన వసతులు లేక అనేకసార్లు విద్యార్థులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే. తమ సమస్యలు పరిష్కరించాలని కొత్త వీసీలను నియమించాలని విద్యార్థులు పట్టుబట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.అలాగే వీసీ పోస్టుల కోసం అనేక మంది ప్రొఫెసర్లు పైరవీలు చేసినట్లు సమాచారం. చివరకు ఎట్టకేలకు వీసీల నియామకంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త వీసీల ఆధ్వర్యంలో యూనివర్సిటీల్లో పరిస్థితి మారుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## కన్సల్టెన్సీ, ఆన్లైన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో మాదారపు మహేందర్ ప్రారంభించిన 786 కన్సల్టెన్సీ మరియు ఇంటర్నెట్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.దీనిలో భాగంగా ముఖ్య అతిథిగా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ మరియు గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కాడబోయిన రమేష్, గొల్లపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్ పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ నాయకులు కంది నరసింహారెడ్డి, చీపతి రాజు, వంగరాజు, పెద్దకాసు రవికుమార్, బిర్రు వినయ్, బిర్రు ప్రభాకర్, బిర్రు మధుకర్, దద్దు కుమారస్వామి, అప్పం ప్రసాద్, అప్పం అమరేష్ మరియు గ్రామ ప్రజలు బిర్రు రమేష్, శంకరయ్య, పిరస్వామి, చొప్పదండి రాజమౌళి మరియు తదితరులు పాల్గొని, ఆశీర్వదించడం జరిగింది.

## యువత క్రీడల్లో రాణించాలి: పిసిసి సభ్యులు సొంటి రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల క్రికెట్ క్రీడోత్సవాలు ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని సూచించినారు. క్రీడల్లో గెలిచిన మొదటి బహుమతిని 10,000 రూపాయలతో పాటు షీల్డ్ బహుకరించినారు. రెండో బహుమతి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ 5,000 రూపాయలతో పాటు బహుమతి అందించినారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,కున్సోత్ నైజాం,పోలిశెట్టి భాను ప్రకాష్, ఎడ్ల వెంకన్న, కున్సోత్ శంకర్, గొట్లకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య జనార్ధన్ మాలో శివలాల్, శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ యూత్ అధ్యక్షుడు గుగులోత్ వెంకన్న, ఉపాధ్యక్షుడు దారం సోప్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బ్లూ కోర్ట్ పోలీస్ అధికారి మద్దెల సుధాకర్

**తొలి అక్షరం/పెద్ద వంగర, అక్టోబర్ 18:** పెద్ద వంగర మండల స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహిస్తున్న బ్లూ కోర్ట్ పోలీస్ అధికారి మద్దెల సుధాకర్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయం లో జరిగిన సమావేశం లో గుడ్ వర్క్ బ్లూకోర్టు సర్టిఫికెట్ ఆఫ్ ఆపరేషన్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారి సర్టిఫికెట్ మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మండలంలో గుడ్ వర్క్ అధిక వర్షాల కారణంగా ఆపదలో ఉన్నవారిని అధిక వర్షాన్ని సహితం లెక్కచేయకుండా చేసిన పనులను గుర్తించి ఈ యొక్క బ్లూ కోర్టుసర్టిఫికెట్ అవార్డు అందుకోవడం ఎంతో ఆనందకరమని అన్నారు నేను నిర్వహిస్తున్న వృత్తికి న్యాయం చేయాలని ఉద్దేశంలో ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో చేసి ముందుకు పోవాలని ఇలాంటి అవార్డులు ఇంకాఎన్నో తీసుకోవాలని నేను అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలొ జిల్లాలో వివిధ మండలాలలో ఉన్నటువంటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ పెద్దవంగర మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఎస్ఐ క్రాంతి కిరణ్ కుమార్.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయం పార్కింగ్ స్థలంలో పెట్టిన ఎక్సైజ్ శాఖ వాహనాలను తక్షణమే తీసివేయాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ - సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా, మున్సిపల్ కమిషనర్‌కు వినతి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) అక్టోబర్ 18:** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గ్రంథాలయం పార్కింగ్ స్థలంలో పెట్టిన ఎక్సైజ్ శాఖ వాహనాలను తక్షణమే తీసివేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం తొరూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రంథాలయం ముందు పార్కింగ్ స్థలంలో ఎక్సైజ్ శాఖ వారు పలు కేసులలో సీజ్ చేసిన వాహనాలను గ్రంథాలయం ముందు స్థలంలో పెట్టడం వల్ల గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులు వాహనాలు నిలిపేందుకు స్థలం లేక ఎక్కడ వాహనాలు నిలపాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదే దారి పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారి కావడం వల్ల ఇరుపక్కల వాహనాలు నిలపడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురికావడమే కాకుండా... ఇరుపక్కల వాహనాలు నిలవడంతో వాహనాలకు చలానాలు వేయడమే కాకుండా వాహనాలను తీసుకువెళ్లి కేసులు పెడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రంథాలయం ముందు ఉన్న వాహనాలను తీసివేసి మరోచోటుకు తరలించి వాహనదారులకు గ్రంథాలయానికి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. లేనియెడల గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులను పట్టణంలోని ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం తీసుకున్న కమిషనర్ స్పందించి మాట్లాడుతూ తక్షణమే ఆ వాహనాలు తీసివేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, పెరుమాండ్ల మధుబాబు, కొంపెల్లి వెంకట్ రెడ్డి, నిమ్మల సోమయ్య, శివరాత్రి యాకన్న, బీమా నాయక్, వీరభద్రం, పురుషోత్తం, మందపురి శ్యామ్, పాష తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టీయును సందర్శించిన ఎంఎల్‌సి తక్కెళ్లపల్లి





**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 18 :** మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జేఎన్టీయూ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఈరోజు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది తరగతి గదులు మరియు వంటగది మరియు హాస్టల్ గదులను నిశితంగా పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది. విద్యార్థులకు వారు కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది తదనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడి కళాశాలలో ఉండబడిన లోటుపాట్ల గురించి తెలుసుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించాలని సదుద్దేశంతో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అద్వితీయమైన విద్యను అందించే విధంగా నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి మరియు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ మరియు రిజిస్టర్ల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మునిసిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న గారు మరియు టిఆర్ఎస్ నాయకులు జర్రిపోతుల వెంకన్న ఎడ్ల వేణుమాధవ్ మారినేని రఘు కన్న మారినేని కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారీగా పెరిగిన వంట నూనె ధరలు

- పేద ప్రజలు కొనలేని పరిస్థితిలో నూనె ధరలు
- ఆందోళన గురవుతున్న వినియోగదారులు



**తొలి అక్షర/నరసింహులపేట, అక్టోబర్ 18:** గత నెల రోజుల నుండివంటనూనెల ధరలు భారీగా పెరిగిపోయాయి. నెల రోజుల్లోనే 15లీటర్లకు నూనె డబ్బారూ.600 వరకు అదనంగా పెరిగిపోవడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో 15 లీటర్ల నూనెడబ్బా 1600 ఉండేది ఇప్పుడు అదనంగా 400 రూపాయలు వరకుపెరిగిపోయింది. ఐదు లీటర్ల డబ్బాకు సైతం 800 వరకు ధరచేరుకుంది. ఒక లీటర్ నూనె 180 రూపాయలు, పల్లి నూనె రెండు వందల ఇరవై రూపాయలు, ఫ్రీడమ్ ఆయిల్, రెండు వందల కాటన్ నూనె 130. పామాయిల్ 125 రూపాయలు,నూనెల ధరలు భారీగా పెరిగిపోవడంతో సామాన్య,మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం పడి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ధరలు పెరిగిపోవడంతో ఆర్థికంగా ఎంతో నష్టపోయామని వాపోయారు.పరిస్థితులు కొంత వరకు కుదుట పడడంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నతరుణంలో వంటనూనెల ధరలు ఆకాశాన్నంటయని అన్నారు. పైన రాష్ట్రాల్లోసరిగ్గా పంటలు లేకపోవడం వలన వంట నూనెల ధరలు పెరిగిపోతున్నాయనివ్యాపారస్తులు పేర్కొన్నారు. ప్రతి రోజు తయారు చేసే తినుబండారాలకుప్రజలు వివిధ రకాల బ్రాండ్ల నూనెలను ఉపయోగిస్తారు. ప్రతినిత్యంవంట నూనెలు ఉపయోగించడంతో జేబుకు చిల్లు పడుతున్నాయని వాపోతున్నారు. అయితే పరిస్థితి ఇలానే ఉంటే వంటలో నూనెలుఉపయోగించాలో వద్దా అని ఆలోచించాల్సి వస్తుందని వినియోగదారులుపేర్కొంటున్నారు. ధరల నియంత్రణ కొరకు ప్రభుత్వం తగిన చర్యలుతీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఒక వారం రోజులు దీపావళి పండుగ వేడుకలు ఉండడంతో కనీసం నూనె ధరలు పెరగడంతో ఇంట్లో వివిధ రకాల పిండి వంటలు అరిసెలు లడ్డూలు కారా పూస చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని మహిళలు ఆరోపిస్తున్నారు మార్కెట్లోకి పోతే కనీసం వెయ్యి రూపాయలు తీసుకెళ్తే కనీసం చేతి కవర్ కూడా నిత్యవసర వస్తువులు రావడంలేదని మండలం మహిళలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెరిగిన నూనె ధరలతో పాటు పప్పు దినుసులు కూడా తగ్గించాలని మండల ప్రజలు కోరారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

- విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి









**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ)అక్టోబర్ 18:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, మరియు మైనారిటీ సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని పాఠశాలలోని సదుపాయాల చెత్త,మరుగుదొడ్ల, నిర్వహణజ సీజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు,సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ బిజ్జల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి: నెక్కొండ ఎస్. ఐ. మహేందర్ రెడ్డి




**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ. మహేందర్ రెడ్డి చేతుల మీదుగా వాక్ ఫర్ ఫ్రీడమ్ మరియు శ్రీ ధరణి స్వచ్ఛంద సేవ సంస్థ, హన్మకొండ వారి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలన పైన అవాగాహన నిమ్మిత్తం పోస్టర్ ఆవిష్కరిచడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ఈదునూరి రమేష్ మాట్లాడుతూ ఇప్పుడునున్న సమాజంలో అనేక ప్రాంతాలలో మానవ అక్రమ రవాణా ఘటణలు ఎక్కువయ్యాయి. సమాజంలో ఏర్పడకుండా నేరగాళ్లు రోజురోజుకి పెరిగిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు మళ్ళీ పునరావృత్తం కాకుండా ఉండటానికి మరియు విద్యార్థులల్లో, ప్రజలల్లో సరైన అవగాహన నిమ్మితం నేడు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాము. అనగా నెక్కొండ మండల కేంద్రంలో అక్టోబర్ 19వ తేదీ 2024న మానవక్రమ రవాణా పై 200 మంది యువత, విద్యార్థిని విద్యార్థులతో అవగాహన ర్యాలీ మరియు మనవహారం నిర్వహించాలని వాక్ ఫర్ ఫ్రీడమ్ మరియు శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాము. పోలీసు విద్యా వైద్య మరియు ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల సౌజన్యముతో అక్టోబర్ 19 ఉదయం 10 గంటలకు విద్యార్థి విద్యార్థులతో ర్యాలీని నెక్కొండ పుర విధుల్లో నిర్వహించి అనంతరం 200 మందితో అంబేద్కర్ సెంటర్ కూడలిలో మానవహారం నిర్వహించాలని ముందస్తు సమాచారం పోలీస్ శాఖ వారికి ఈ సందర్భంగా తెలియజేయండం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ మోహన్, యాకమ్మ, సాయిరెడ్డిపల్లి మాజీ ఎం. పి. టి. సి. బండారుపల్లి శ్రీనివాస్, వెంకన్న, పోలీస్ శాఖ నుండి గౌతమ్, శ్రీలత, తిరుపతి, చైతన్య కుమార్, విజేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండల పంచాయతీ స్లీపర్ ఈదునూరి జంపయ్య అనారోగ్యంతో మృతి



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఈదునూరి జంపయ్య వయస్సు 65 సంవత్సరాలు గ్రామపంచాయతీ కార్యాలయం నెక్కొండలో గత 20 సంవత్సరాలుగా స్వీపర్గా పనిచేయడం జరిగింది.అనారోగ్యం రీత్యా చనిపోవడం జరిగినది.వారి కుటుంబాన్ని పంచాయతీ కార్యదర్శి సదానందం మరియు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య సందర్శించి వారి పార్థివదేవానికి నివాళులర్పించారు వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు లేక సరియైన వైద్యం అందక నిత్యం పారిశుద్ధ్య పనులుచేయడం వల్ల వారు అనారోగ్యానికి గురై చనిపోతున్నారని, ఈ నెలలోనే ముగ్గురు పంచాయతీకార్మికులు మండల కేంద్రంలో చనిపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబాలు వీధిన పడ్డాయని, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనేక ప్రభుత్వాలు వచ్చి పోతున్నప్పటికీ పంచాయతీ కార్మికుల పట్ల వైద్య ఖర్చుల నిమిత్తము కానీ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కానీ లేక చనిపోతున్న కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీ కార్మికుల పట్ల సరి అయిన వసతి సౌకర్యాలు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని చేపించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రతి సంవత్సరం రెండుసార్లు హెల్త్ చెకప్ చేయించాలని, రక్షణ పరికరాలు ఇవ్వాలని ప్రభుత్వమే వీరి ఆరోగ్యం పట్లబాధ్యత తీసుకొని చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా నాయకురాలు గజ్జెలమౌనిక, యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్, మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మెరుగు మదార్, ఈదునూరి బిక్షపతి గుజ్జునూరి రాజు,సింగారపు కర్ణాకర్,బస్కే శ్రీను సింగారపు యాకయ్య, సింగారం స్వామి శివరాజు, కందిక ప్రవీణ్, కనకం కృష్ణ ,సింగంఉపేంద్ర, జంజాల సబిత,దునూరి మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర గొలుసు దొంగను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ , సిసిఎస్ పోలీసులు




**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 18:** మహబూబాబాద్ పట్టణంలో గత కొంత కాలంగా వరుస చైన్ స్నాచింగ్ లు జరుగుతున్నందున ప్రజలు భయబ్రాంతు లకు గురవుతున్నారని గౌరవ జిల్లా ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు శ్రీ. చెన్నయ్య ఆడిశనల్ ఎస్ పి పర్యవేక్షణలో మహబూబాబాద్ డి ఎస్ పి తిరుపతిరావు గారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ మరియు సి సి ఎస్ పోలీసులు 4 బృందాలుగా ఏర్పడి తేదీ 18.10.2024 న ఉదయం 0600 గం,లకు వాహనాలు తనిఖీ చేయుచుండగా మహబూబాబాద్ ఇల్లందు రోడ్ ఆర్తి గార్డెన్ దగ్గరలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా బయ్యారం వైపు నుండి మహబూబాబాద్ వైపు కు హీరో స్పెండర్ బైకు పై వస్తూ పోలీసు వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకోవడం జరిగింది,అతని యొక్క వివరాలు:ఆంగోతు విక్రమ్ S/o ఏసు, వయస్సు: 31 సం, కులం: లంబాడ, వృత్తి: డ్రిల్లింగ్ మిషన్ వర్క్ / రామాలయం ఎదురుగా, బయ్యారం, మహబూబాబాద్ జిల్లా,వివరాల్లోకి వెళితే ఆంగోతు విక్రమ్ తన తల్లిదండ్రులతో కలిసి 2013 వరకు ఖమ్మం లో ఉండేవాడు. ఆ తర్వాత విక్రం తల్లి దండ్రులు గార్ల బయ్యారం కు షిఫ్ట్ అయ్యారు, దాంతో విక్రం కిరాయి ఇంట్లో ఉంటూ డిగ్రీ చదువుతున్న సమయంలో సెల్ ఫోన్ లో ఆన్ లైన్ బెట్టింగ్ ఆడటం అలవాటు అయి డబ్బులు పోగొట్టుకొని అప్పులైనాడు, తిరిగి డబ్బులు ఎలా సంపాదించాలని సెల్ ఫోన్ ఫేస్ బుక్ లో చైన్ స్నాచింగ్ సిన్లు చాలాసార్లు చూసి, తను కూడా అలాగే చైన్ స్నాచింగ్ లు చేసి డబ్బులు సంపాదించి, అప్పులు తీర్చి తిరిగి ఆన్ లైన్ బెట్టింగ్ లు ఆడుతూ జల్సాలు చేస్తూ బ్రతుకుదాం అని ప్లాన్ చేసుకొని గత సంవత్సరం నుండి తన తండ్రి యొక్క హీరో స్పెండర్ ప్లస్ బైక్ పై ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లాల ఏరియాలో తిరుగుతూ ఒంటరిగా వెళ్లే మహిళల మెడలలో ఉన్న బంగారు వస్తువులను లాక్కొని దొంగతనాలు చేసినాడు. గొలుసు దొంగతనాలకు వెళ్లేటప్పుడు ఎవరు గుర్తుపట్టకుండా తమ బైక్ యొక్క నెంబర్ ప్లేట్ ను తొలగించి ముఖానికి మాస్క్ ధరించి చైన్ స్నాచింగ్ లు చేసినాడు, ఇప్పటివరకు మహబూబాబాద్ పట్టణంలో కృష్ణ కాలనీ లో ఒకటి, బ్యాంకు కలోనీలో రెండు, కంకర బోడు ఏరియా లో ఒకటి చొప్పున మొత్తం 4, ఖమ్మం టౌన్ ఏరియాలో 7 గొలుసు దొంగతనాలు చేసినాడు, తాను దొంగిలించిన బంగారు వస్తువులను ఎవరికైనా అమ్ముకునేందుకు తమ స్పెండర్ బైక్ పై నిన్న మహబూబాబాద్ కు వస్తుండగా మహబూబాబాద్ ఆర్తి గార్డెన్స్ వద్ద పోలీసు వారు పట్టుకోవడం జరిగింది,స్వాధీనపరచుకున్న వస్తువుల వివరాలు:1) 22.4 తులాల బంగారు వస్తువులు,2) హీరో స్పెండర్ ప్లస్ బైక్,3) Oppo Smart Phone-01 (వీటి మొత్తం విలువ రూ. 14,63,000/-) మరియు4) మణప్పురం గోల్డ్ లోన్ నందు తాకట్టు లో ఉన్న బంగారు వస్తువులు 33 గ్రా, మార్కెట్ విలువ 5.2,31,000/- (మొత్తం బంగారు వస్తువుల యొక్క మార్కెట్ విలువ రూ.16,94,000/-)ఇతనిపై సస్పెక్ట్ షీట్ మరియు పీడీ యాక్ట్ కూడా పెట్టి నిఘా పెంచడం జరుగుతుంది.కావున ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఏరియాలలో అనుమానాస్పదంగా తిరిగినట్లయితే వెంటనే డయల్100 కి కాల్ చేయవలెను, ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తులను పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సిబ్బంది పి సి లు నరేష్, బాలు మరియు మధుసూధన్ రెడ్డి లను ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ అభినందించినారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు...

**- ఇందిరమ్మ కమిటీలను గ్రామ సభల ద్వారా ఎన్నుకోవాలి....**





**తొలి అక్షరం/ తోరూర్ రూరల్, అక్టోబర్ 18:** ఈరోజు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారిని తొర్రూర్ మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ప్రజలను భాగస్వామ్యం చేసి గ్రామసభలు మున్సిపాలిటీ వార్డు సభలు నిర్వహించి కమిటీ వేయవలసి ఉండగా అలాగే వేయాలని తొర్రూర్ ఎంపీడీవో గారికి ఈనెల16 వ తారీఖున బి ఆర్ స్ పార్టీ వినతిపత్రం ఇవ్వగా గ్రామసభలు నిర్వహించి కమిటీలు వేస్తామని చెప్పి నిన్నటి రోజున ఎవరో ఇచ్చిన పేర్లను ఎంపీడీవో గారు కలెక్టర్ గారికి పంపించినారు అలాగే మున్సిపల్ కమిషనర్ గారు కూడా పంపించినారు ఈ విషయమై నియమ నిబంధనలు అనుసరించి కమిటీలు వేయవలసిందిగా వారు పంపించినవి ఆమోదించవద్దని జిల్లా కలెక్టర్ గారిని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు బిందు శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్ కుర్ర శ్రీనివాస్ తొర్రూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి కౌన్సిలర్ శంకర్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే అంకుష్ తమ్మెర వీరభద్రరావు సొసైటీ డైరెక్టర్ జనార్ధన్ రాజు గ్రామాల ఇన్చార్జిలు ధరావత్ బాలు లేగల వెంకటరెడ్డ రాయిశెట్టి వెంకన్న గుగులోతు రమేష్ మహంకాళి భూపతి పెద్దబోయిన రామ్మూర్తి రాష్ట్ర బీర్ఎస్వి నాయకులు బానోత్ రాజకుమార్ దేవేందర్ రావు బొలగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ అవార్డు నాగన్నకు ప్రకటించడం , మా గ్రామానికి ఎంతో గర్వకారణం : యువ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 18:** సుద్దాల హనుమంతు జానకమ్మ గార్ల జాతీయ అవార్డు మా రాజారం గ్రామంలో పుట్టి పెరిగిన పరకాల నాగన్నకు రావడం రావడం హర్షించదగ్గ విషయం అని యువ నాయకుడు కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు. ప్రజల పాటై ప్రజల గొంతుకై 50 ఏళ్లుగా పాటలే ప్రస్థానంగా తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని కష్టాలొచ్చినా పాటని విడువని పాటగాడు అరుణోదయ నాగన్న అని ఉపేందర్ రెడ్డి కొనియాడారు. ఇలాంటి మంచి వ్యక్తి అరుణోదయ నాగన్నకు సుద్దాల ఫౌండేషన్ తరపున జాతీయ పురస్కారాన్ని ఈ నెల 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇస్తున్నారు కావున మన రాజారం గ్రామస్తులు, కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకి డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డిజెఎఫ్) వినతి





**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 18:** డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు సమస్యలపై వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాన్ని అందించడం జరిగింది. అందులో భాగంగా జిల్లా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోశాల బిక్షపతి గౌడ్, కార్యదర్శి అంజత్, డి జె ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి సోరపాక రాజు, డి జె ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్, కోశాధికారి ముదిగొండ శ్రీనివాసులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి సోరపాక రాజు మాట్లాడుతూ... వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లతో సంబంధం లేకుండా యూనియన్లు, మీడియాలకు, అతీతంగా ఇండ్ల జాగలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ప్రతి జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థల్లో 50 శాతం రాయితీ కల్పించాలని, అందరితో పాటు సమానంగా ఇవ్వాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు ర్యాలీగా బయలుదేరి వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం నుంచి స్టూడియో ఫోర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్ తొలి అక్షరం న్యూస్ రిపోర్టర్ మాదారపు శ్రీనివాస్, అక్షర దివిటి న్యూస్ రిపోర్టర్ కూస సుదర్శన్ ప్రజా అక్షరం న్యూస్ రిపోర్టర్ వెంకన్న,రాకేష్,ఎన్ టెన్ న్యూస్ రిపోర్టర్ స్వామి గౌడ్, నిజం న్యూస్ రిపోర్టర్ రవి, ప్రెస్ న్యూస్ సీఈవో సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

**- పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ పార్టీ పెళ్లి కనుక**



**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 18:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు మంజూరైన 24,02,784 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు,రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చలిస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, వడ్డెకొతపెల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దంతలపెల్లి ఉపేందర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి వెంకన్న. మాజీ వార్డ్ సభ్యులు చిలసాని మల్లేష్. యూత్ నాయకులు. చట్టు యాకన్న.బిసి సెల్ శ్రీనివాస్, మైనరాటి సెల్ జానీ, వెంకన్న, సోసల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య, సంతోష్, రవి, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు, ఆర్ ఐ. లస్కర్ తదితరులు, పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**- పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి: టిజిపిఎస్‌సి చైర్మన్ మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 18:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ త్రీ పరీక్షల నిర్వహణపై చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా టి జి పి ఎస్ సి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వం, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రూప్ త్రీ,టూ, పరీక్షలు నిర్వహణకు యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉండాలని, స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్ ల ప్రకారం సిబ్బందిని నియమించి, ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు,మూడు పెపర్స్ లకుగానూ నవంబర్ 17, తేదీన ఉదయం, సాయంత్రం, రెండవ రోజు, 18,న ఉదయం ఒక్క పేపర్ లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మహబూబాబాద్ డివిజన్ (13) తొర్రూరు డివిజన్ (8) ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా 7704, మంది పరీక్షలకు హాజరవుతున్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ, ఆర్టిఓ సంబంధిత శాఖల సిబ్బందితో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని పరీక్షల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని టీ జీ పి ఎస్ సి చైర్మన్ కు తెలిపారు, ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, జెఎన్టియూ ప్రిన్సిపల్ బలరాం నాయక్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.




## పెరటి కోళ్ల పెంపకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి ...



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 18:** కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉషోదయ, మదర్ థెరిస్సా గ్రామైక్య సంఘాలలో పెరిటి కోళ్ల నాటు కోళ్ల పెంపకం ద్వారా స్వయం ఉపాధి కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు రుణము ఇచ్చి పెరటి కోళ్ల పెంపకానికి ప్రోత్సాహంగా పెరటి కోళ్లను పెంచుకోవాలని ఐకెపి ఏపిఎం రాజీవ్ అన్నారుద.ఉప్పరపల్లి గ్రామంలో ఉషోదయ మదర్ థెరిస్సా గ్రామైఖ్య సంఘాలకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు, ఐకెపి సీసీ పిల్లి శ్రీనివాస్ చాగంటి శ్రీనివాస్ ,వత్సాల సాంబయ్య ,విమల, నవీన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు జ్యోతి, పద్మ ,రాధిక, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చిన్నారి నిత్విక పుట్టినరోజు వేడుకలు




**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 18:** నర్సంపేట లో చిన్నారి నిత్విక పుట్టినరోజు వేడుకలను వారి తల్లి దండ్రులు ప్రముఖ సాఫ్ట్వేర్ నిపుణులు నవీన్ తల్లి రోషిని వారి స్వంత పట్టణం ఐన నర్సంపేట లో వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు. పాప భవిష్యత్తు ను దృష్టి లో పెట్టుకొని పాప పేరు పైన ఎస్ బి ఐ లైఫ్ లో చిల్డ్రన్ పాలసీ చేసి పాప పుట్టినరోజు సందర్భంగా ఎస్బిఐ లైఫ్ పాలసీపై అవగాహన కల్పిస్తూ పిల్లల భవిష్యత్తుకి భరోసా అందించాలని వినూతన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి నుంచి వారి పేరు పైన సేవింగ్స్ చేస్తే భవిష్యత్తు అవసరాలకు ఉపయోగ పడుతుంది అని వారు అన్నారు.అలాగే చిన్నారిని వారి తాతలు, మరియు బంధువులు ఆశీర్వదించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ ప్రవేశాలకు అక్టోబర్ 30 గడువు



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 18:** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2024-2025 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశ గడువు పొడిగించబడిందని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్, కోఆర్డినేటర్ డాక్టర్ వి. పూర్ణచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్ లేదా ఓపెన్ ఇంటర్, రెండు సంవత్సరాల ఐటిఐ, డిప్లమా పూర్తి చేసి, ఆసక్తి కలిగిన వారు అక్టోబర్ 30వ తేదీలోపు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## షాహిద్‌నీ సన్మానించిన రాష్ట్ర ఆటో జేఏసీ అధ్యక్షులు మంద రవికుమార్

**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 18:** ఇటీవల కేసముద్రం మండల హర్పణ పల్లి గ్రామానికి చెందిన షాహిద్ జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించి, అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన ఆటో డ్రైవర్ కుమారుడు షేక్ షాహిద్ నీ సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ అధ్యక్షులు మంద రవికుమార్ మరియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నలమసా సాయి శాలువాతో ఘనంగా సన్మానించరు ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ అధ్యక్షులు మాట్లాడుతూ తమ తోటి ఆటో డ్రైవర్ కుమారుడు జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించడం చాలా గర్వకారణంగా వందన్నారు, ఉన్నత శిఖరాలు అధిగమించేలా కృషి చేయాలని అందుకు మేము కూడా మీకు సహకారం అందిస్తామని తమ మద్దతు మీకు ఎప్పుడు ఉంటుందని వారు తెలియజేశారు,



# ఎమ్మెల్యే" అందరివాడు"

**- అనుచిత వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవాలి...**

**- ధీటుగా సమాధానంచెప్పిన నేతలు..**





**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 18:** ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అందరివాడు, ఆయనపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనుకకు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్ల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాయన సత్యపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ వ్యవహారంలో కొంతమంది నాయకులు అసహనం వ్యక్తం చేసి రసభాస చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్ల వర్గీయులు ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తూ, చేసిన వ్యాఖ్యలను వెనకకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాలలో ఎమ్మెల్యే ఆదేశం ప్రకారం కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఇందిరమ్మ కమిటీలను వేయడం జరిగిందని, కమిటీల వ్యవహారంలో ఎక్కడైతే సమన్వయం లేదో ఎమ్మెల్యే అక్కడికి వెళ్లి స్వయంగా పరిశీల చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని జీర్ణించుకోలేని నాయకులు ప్రసారమాధ్యంలో ఎమ్మెల్యే పట్ల దురుసుగా వాక్యాలు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే గెలుపు కోసం వారు ఒక్కరే కృషి చేయలేదని గెలుపు వెనుక ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టి కృషి ఉందని విష యం మర్చిపోవద్దు అన్నారు. ఎమ్మెల్యే మురళి నాయక్ ను పొలిమేర దాటనీయడం అనడం, పొలి మేర నీ అయ్యా జాగిరి కాదని, మండలం నీకెంత హక్కు ఉందో మాకు కూడా అంతే హక్కు ఉందని, ఇకముందు ఎమ్మెల్యే పై ఎలాంటి వ్యాఖ్యలు చేసిన సహించేది లేదనివారు హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీలో కొత్తగా వచ్చి చేరిన వారు ఎవరూ లేరని పార్టీ కొరకు అనాధ నుండి పనిచేసిన వారే ఉన్నారని ఆ ముగ్గురే పార్టీ పార్టీని నష్టపరుస్తూన్నారనడం ఎంత వరకు సమంజాసమని వారి అవివేకానికి వదిలేస్తున్నామన్నారు.ఇప్పటికైనా స్థాయిని మించి మాట్లాడడంమానుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడులో ఉచితంగా మహిళలకు మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీని ప్రారంభించిన సాయి స్వచ్ఛంద సంస్థ నాబార్డ్ సీఈవో ఇమడపాక వెంకన్న






**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 18:** స్వయం శక్తితో ఆర్థికంగా మహిళలు రాణించాలని వంట ఇంటికే పరిమితం కాకుండా కుటుంబానికి ఆర్థిక సహకరించడానికి మహిళలు స్వశక్తితో ఎదగాలని రైతు ఉత్పత్తిదారుల సంఘం నాబార్డు సాయి స్వచ్ఛంద సంస్థ సీఈవో ఇమడపాక వెంకన్న అన్నారు. శుక్రవారం బచ్చోడు గ్రామంలో మహిళలకు ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మగ్గం వర్క్. ఎంబ్రాయిడరీ తోపాటు ఇతర టెక్నాలజీతో ఆర్థికంగా ఎదగడం కోసం ఈరోజు బచ్చోడు గ్రామాన్ని ఎంపిక చేసి విడతల వారీగా ట్రైనింగ్ ఇవ్వటానికి సాయి సంస్థ నాబార్డ్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. శిక్షణ పూర్తయిన మహిళలకు ఉచితంగా మెటీరియల్ కంప్యూటర్లు ఇతర సామాగ్రి ఇచ్చి 20 రోజులపాటు శిక్షణతో పాటు మధ్యాహ్నం స్నాక్స్ వంటి ఏర్పాటు చేయడం జరుగుతుందని శిక్షణ తీసుకుంటున్న మహిళలకు రోజుకి 50 రూపాయలు చొప్పున గౌరవ వేతనం కూడా నాబార్డు అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చోడు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నాబార్డ్ మాజీ చైర్మన్ తిమ్మిడి హనుమంతరావు. సీఈవోలు శిరీష. సైదులు. ట్రైనింగ్ మాస్టర్ రాజు. శిక్షణ తీసుకుంటున్న మహిళలు తోట శశికళ. తిమ్మిడి స్పందన. గోపగాని శ్రావణి. అంగిరేకుల మల్లేశ్వరి. గుజ్జ బిందు. అంగిరేకుల ఉమా. ధరావత్ కవిత. గొర్రెపాటి రేణుక. గుజ్జ అనూష. నీరుడు ఉమామహేశ్వరి. పల్లె యామిని. సుంకరి సత్యనారాయణ. నీరుడు ఉదయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడ సామాగ్రి వితరణ..

**- చిన్న నాటి జ్ఞాపకాలను ఎప్పటికీ మరువం ..**

**- 2004-005 పదవ తరగతి బ్యాచ్..**

**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 18:**కన్న తల్లిని,పుట్టిన గడ్డను ఎప్పటికీ మరిచిపోకూడదు అంటారు.కానీ చిన్ననాడు చదువుకున్న పాఠశాలను మరిచి పోకూడదు అనే దృఢ సంకల్పంతో 2004-05 పదవ తరగతి విద్యార్థులు తోచిన సాయం అందించి క్రీడ సామాగ్రిని అందించారు.వివరాల్లోకి వెళ్ళితే నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామంలో చదువుకున్న 2004/05 విద్యార్థులు లింగాల వెంకన్న గౌడ్ జ్ఞాపకార్థం చిన్న నాటి మిత్రులు తొలి అక్షరం విలేఖరి సంపత్ చారి ,కుమార స్వామి, ప్రవీణ్, కార్తీక్ సందీప్ ఏకాంబరం ,రాజు సోమిరెడ్డి, వెంకన్న, అశోక్ ,ఆర్ అశోక్ ,జి అశోక్ ,మహేందర్ బిక్షపతి ,రఫీ, మిత్రులు కలిసి జిల్లా పరిషత్ హై స్కూల్ రాజుల కొత్తపల్లి పాఠశాలకు క్రీడా సామాగ్రిని అనౌన్స్మెంట్ స్టాండ్ ను బహుకరించారు. పాఠశాల క్రీడా సామగ్ని వితరణ పట్ల పూర్వ విద్యార్థులు చూపిన నా ప్రభుత్వం పట్ల పలువురు అభినందించారు.



## అకాల వర్షాలతో పత్తి పంట నష్టపోయిన రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**







**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 18:** నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి,ఖానాపురం,నెక్కొండ మండలాల లో అకాల వర్షంతో పత్తి పంట నష్టపోయిన రైతులకు అండగా ప్రతి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలు నల్లబెల్లి ,ఖానాపూర్, నెక్కొండ మండలాల్లో అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,నిత్యం కురుస్తున్న వర్షాలతో తెలంగాణ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారు.70% పడిపోయినా పత్తి దిగుబడి సమీక్ష జరుపని ప్రజాప్రతినిదులు,అధికారులు. రైతులు పెట్టుబడి పెట్టి నిత్యం శ్రమించిన కనీసం పెట్టిన పెట్టుబడి కి సరిపడ కూడా దిగుబడి రావడం లేదు ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం లేదు. రైతులకు పెట్టుబడి సాయంగా రావలసిన రైతు భరోసా రావడం లేదు, సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగక రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. రైతులకు పండించిన అన్ని పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతులకు బోనస్ అందివ్వడం లేదు. ఇప్పటికీ సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవడం వచ్చిన కాస్త దిగుబడి కూడా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది.పత్తి పంట నష్టపోయిన రైతులకు కచ్చితంగా నష్టపరిహారాన్ని చెల్లించాలని దీనిపై రైతుల పక్షాన సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేస్తాం రైతులను సైతం పోరాటాలకు సిద్ధం చేస్తాం ప్రభుత్వం వెంటనే స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఓడీ సీఎంస్ ఛైర్మెన్ ,పిఎసిఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీ, జ్పీటీసి లు ,ఎంపిటిసి, సర్పంచ్ లు,క్లస్టర్ బాధ్యతలు రైతు సంఘం నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల సత్తా చూపిస్తాం..!!

**- గిరిజన ఎమ్మెల్యే అవమానిస్తే సహించేది లేదు,**

**మండల ఎల్హెచ్పి ఎస్ ఖండన ...**





**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 18:** గిరిజన ఎమ్మెల్యేను అవమానిస్తే గ్రిజనుల సత్తా చూపిస్తామని మండల ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు దేవేందర్ నాయక్,భూక్యా బాలాజీ నాయక్ మాట్లాడుతూమహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ రాజ్యాంగబద్ధంగా గిరిజన ఎమ్మెల్యేగా ప్రజలందరి మద్దతుతో 50వేల భారీ మెజార్టీతో గెలిచిన గిరిజన ఎమ్మెల్యేను తక్కువ చూపుతో గిరిజనుడని అవమానకర ఏకపదజాలంతో మాట్లాడిన వారికి గిరిజనులు తప్పకుండా బుద్ధిచెబుతారాన్నారు.వ్యక్తిగతమైనటువంటి స్వార్థపూరిత అవకాశాల కోసం ఎమ్మెల్యే పై దూషించడంతగదన్నారు.గిరిజన ప్రజా ప్రతినిధుల జోలికొచ్చి కులంకారంతో డబ్బులు అహంకారంతో అవమానిస్తే గిరిజనుల ప్రతాపం చూపిస్తాం. నువ్వు దొర అనే కదా మా లంబాడి జాతికి మమ్మల్ని అవమానిస్తున్నావు మా దమ్మేందో నీకు కూడా చూపిస్తాం దొర జాగ్రత్త అని హెచ్చరించారు. అధ్యక్షులు దేవేందర్ నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్నీ పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్..

**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 18:** మృతురాలి కుటుంబాన్నీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు..మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన పడిదం కట్టస్వామి ఆర్ఎంపీ గా సేవలందిస్తూ గుండె ఇంగ గ్రామంలో స్థిరపడ్డారు.గత కొన్ని రోజులుగా ఆయన భార్య పడిదం నవనీత అనారోగ్యానికి గురై నిన్న మరణించగా స్వంత గ్రామమమైన అక్కల్ చెడకి పార్థీవ దేహాన్ని తీసుకురాగా గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.కాగా ఈ రోజు వారి స్వగృహానికి చేరుకున్న మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు..అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు..ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ వైస్ ఎంపీపీ భరత్ బోనగిరి సారయ్య బాధవత్ వీరు నాయక్ బాధవత్ పెద్ద వీరు భూక్య సురేష్ ముత్యం భద్రయ్య పెద్దమ్మల రాజేందర్ లావుడ్యా వెంకన్న భూక్య రవి ఆకుల అశోక్ షేక్ కయాజ్ ఒంటరి బాబు ఒంటరి రాజు పడిదం కట్టస్వామి కరెడ్ల శివ ఇస్లావత్ రాంచంద్రు బోనగిరి ప్రశాంత్ బాధవత్ సంతోష్ బాధవత్ సురేష్ సంతోష్ సతీష్ బాణోత్ రవి నాయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## లైన్ ఇన్స్పెక్టర్లకు సన్మానం



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 18 :** మహబూబాబాద్ పురపాలక సంఘం 23,24,25 మరియు 26 వార్డు పరిధిలోని గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ ఖదీర్ మరియు శ్రీనివాస్ గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రాత్రి అనక పగలు అనగా విశేష సేవ చేసిన వారు పదోన్నతిలో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్తున్న సందర్భంగా వారిని మున్సిపల్ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న సన్మానించడం జరిగింది.

## మహిళా శక్తి కార్యక్రమంలో కోళ్ల పంపిణీ..



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 18:** కేసముద్రంలో శుక్రవారం కేసముద్రం స్టేషన్, పెనుగొండ, బేరువాడ , దన్నసరి, ఉప్పరపల్లి, కాట్రపల్లి, వెంకటగిరి, ఇంటికన్నె, రంగాపురం, కలువల గాంధీనగర్, కోమటిపల్లి మరియు ఇనుగుర్తి గ్రామాలలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 2000 పెరటి కోళు (సోనాలి రకం ) స్వయం సహాయక సంఘాల సభ్యులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోఏపీఎం, సీసీ లు,వివోఏలుస్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 18:** పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో విద్యుదాఘాతం తో రైతు మృతి చెందినడు స్థానికుల కథనం ప్రకారం.గ్రామానికి చెందిన రైతు బాల్య కోమారస్వామి సమీపంలోని తన పొలం లో పొలానికి నీరు పారించేందుకు వెల్లగా బోరు వద్ద వైరు ఊడిపడడం వల్ల విద్యుత్ షాక్ గురైనట్లు స్థానికులు తెలిపారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

**- అందించిన అత్తి కుమారస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 18:** వరంగల్ జిల్లాపర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన పంతంగి ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసిన అత్తి కుమారస్వామి వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అదేవిధంగా బలే రాజు గౌడు వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, పట్టాపురం రాజు, జుట్టుకొండ రాజు, నరుకుడు రవి మండల ఎస్సీ సెల్ కన్వీనర్, వల్లందాస్ నరసయ్య వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రంగు కుమారస్వామి, మోడం రమేష్, పట్టాపురం కొమురయ్య, బైరి ఎల్లేష్, జుట్టుకొండ దేవేందర్, బిక్షపతి, వీరయ్య వేణు వెంకటేష్ అనిల్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి ఎందుకు ఈ దుస్థితి..?

**- అడిగే వారు లేరనా .. లేదా ఎవరు పట్టించుకోరు అన్న ధైర్యమా ? - అసలు డిప్యూటేషన్ల పై డాక్టర్లు ఎందుకు. ? తిరుమలాయపాలెం కి పర్మినెంట్ డాక్టర్లు ఉండరా - 10 గంటలకి వస్తారు 12 గంటలకి వెళ్ళిపోతారు. అంటే వీరు రోజు రెండు గంటలు డ్యూటీ చేస్తే సరిపోతుందా - ఇట్టి విషయంపై ఉన్నతాధికారులను సంప్రదించగా నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెబుతున్నారు - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకాలో ఇలా జరుగుతుందంటే వేరేచోట పరిస్థితి ఎలా ఉన్నాయో ఆలోచించాలి - కలెక్టర్ గారు స్పందించాలి**




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 18:** తిరుమలాయ పాలెం మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ గాడి తప్పుతుంది ఎందరు వైద్యులు ఉన్నారు ఎవరు విధులు ఎప్పుడు నిర్వహిస్తున్నా వివరాలేమి రోజువారి బోర్డుపై రాయడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు అంతేకాకుండా ఉదయం 10 గంటలకు వస్తారు 12 గంటలకు వెళ్లి పోతారు పాలేరు శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలా కాలనీ ఇలా ఉందంటే వేరే ప్రాంతాల్లో ఎలా ఉంటుందో మరి ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు అవటంవల్లనే ఇంత దారుణంగా వ్యవస్థ ఉంది ఆస్పత్రి ఆవరణంలో సీసీ కెమెరాలు పనిచేయవు ఎందుకు చేయవు వారికే తెలుసు వల్లనే ఉందంటే అలాగే రోగులకు మందులు లేవని బయట కొనుక్కోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు పేద కుటుంబాల రోజులు ఆర్థిక ఇబ్బందులు గురి అవుతున్నాడు అన్ని మందులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తనిఖీల్లో చెబుతున్న వైద్యాధి కారులు... రోగులు వెళితే మాత్రం భిన్నంగా వ్యవహరిస్తున్నారు ప్రశ్నిస్తే ఎవరికి చెబుతారో చెప్పుకోండి అని మాట్లాడటం విస్మయానికి గురిచేస్తుంది. **ప్రభుత్వ డాక్టర్లు.... ప్రైవేటు దందా...** ప్రభుత్వ వైద్యులు 50 శాతం మంది ప్రస్తుతం ప్రైవేటు క్లినిక్ లో నడపడం లేదా ప్రైవేట్ ఆస్పత్రిలో గెస్ట్ వైద్యులుగా పని చేయడం జరుగుతుంది ఉదయం ఓపి తరువాత చాలామంది డాక్టర్లు ఆసుపత్రి నుంచి వెళ్ళిపోయి సొంత క్లినిక్ నడుపుతున్నారు సర్కార్ ఆస్పత్రిలకు వచ్చే పేద సామాన్య రోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు జిల్లా ఉన్నత స్థాయి డాక్టర్లు కూడా సొంత ప్రవేట్ క్లినిక్ లో ఆసుపత్రిలో ఉద్యోగులుగా ఉండటం తో సర్కారు ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందటం లేదు. **అనాధికారిక డిప్యూటేషన్లే అధికం...** తిరుమలాయపాలెం లో ఇష్టానుసారంగా డిప్యూటేషన్లు పై వస్తున్నారు. ఎవరికి కూడా అధికారిక ఆర్డర్లు లేవు... అంతా పైరవీలతో ఇష్టమున్న చోట విధులు నిర్వహిస్తామని మౌఖీక ఆదేశాలతో విధులు నిర్వహిస్తున్నారు. కానీ డిప్యూటేషన్ల పై తిరుమలాయపాలెం పీహెచ్?సీల్లో మరియు వైద్య విధాన పరిషత్ కి వస్తున్నారు . పీహెచ్?సీలో పనిచేసే కొంత మంది వ్యక్తిగత అవసరాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. వీరి పరిస్థితి మరి దారుణంగా ఉంది ఇక్కడ కాకపోతే ఇంకోచోట చేస్తాం అని మరీ నిర్లక్ష్యంగా చెబుతారు మీరు అంతేకాకుండా ఆ పీహెచ్?సీల్లో పనిచేసే స్టాఫ్? నర్సులు, ఆశావర్కర్లు వేధింపులకు గురిచేస్తున్నారు. కనీసం ఏఎన్ఎం లను మనుషుల్లాగా కూడా గుర్తించని పి హెచ్ సి వైద్యాధికారి ఏమైనా మాట్లాడితే వార్నింగ్ ఇవ్వటం జీతాలు రాకుండా చేస్తానని బెదిరించడం మీ దిక్కున చోట చెప్పుకోండి అనడం ... వింటుంటేనే ఇలాగా ఉందంటే భరించే వారి పరిస్థితి ఎలా ఉందో జిల్లా కలెక్టర్ పరిశీలించాలి.. మహిళా సిబ్బందనే గౌరవం లేకుండా దుర్భాషాలాడుతున్నారని వారు చెప్పుకుం టున్నారు వారు మాటాలను చెప్పుకోలేక మానసికంగా లోలోపన కుంగిపోతున్నారు. అంతేకాకుండా ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేదని తెలుస్తోంది. అసలు ప్రభుత్వ జీతాలతో పని చేసే వారికి ఈ డిప్యూటేషన్లేంటి రాజకీయాలతో సంబంధం ఏంటి అని మండల ప్రజలు,రోగులు మండిపడుతున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతమైనందుకే అధికారులు విధులకు రాలేక డిప్యూటేషన్ లపై దృష్టి పెట్టి రాజకీయ నాయకులతో పైరవీలు చేసుకునరాని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

---

## పార ఒలంపిక్స్‌లో కాంస్య పథకం సాధించిన దీప్తి జీవంజికి సన్మానం



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 18:** పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవంజి ఇటీవల జరిగిన పారఒలంపిక్స్ లో కాంస్య పథకం విజేతగా విజయం సాధించడం తోఘనంగా సన్మానం ఈ రోజున మండలానికి చెందిన వివిధ పార్టీ నాయకులు దీప్తి నివాసంలో ఆమెకు శాల్లువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది. రాబోయే రోజులలో కూడా ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలవాలని దీప్తిని ఆశ భావంతెలియజేయునది ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరస య్య ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మాజీ జంగిలి భాస్కర్. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్ బి ఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్. టిఆర్ఎస్ నాయకులు చిన్న పెల్లి దేవేందర్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఆడపిల్లలను రక్షిద్దాం..సృష్టిని కాపాడుకుందాం

**- వరకట్న సమస్యకు ముగింపు పలకాలి - అమ్మతనానికి విలువనిద్దాం.. భ్రూణ హత్యలను నివారిద్దాం**

**- ఎస్డిఎస్ఎస్ అధ్యక్షులు,ఎల్ఎల్బీ కుమ్మజెల్ల రాంబాబు**

**తొలి అక్షరం/పర్వతగిరి,అక్టోబర్18:** ఒకప్పుడు భర్త చనిపోతే సతీ సహగమనం పేరుతో బ్రతికి ఉన్న భార్యను అదే చితిమంటల్లో వేసి దారుణంగా చంపేసేవారు.ఆ తర్వాత కన్యాషుల్కం పేరుతో ఆడపిల్లను అంగట్లో సరుకులా కొనుక్కొని వెళ్లేవారు.నేడు ఆధునిక భారతం లో వరకట్నం పేరుతో లక్షలు,కోట్లు,ఆస్తులు,నగదు అబ్బాయిలకు చెల్లిస్తే కానీ అమ్మాయిల పెళ్లిళ్లు కాని పరిస్థితి.కడుపులో ఉన్నది ఆడపిల్ల అని గుర్తించి కర్కషంగా బ్రూణ హత్యలకు పాల్పడే తల్లీ తండ్రులకు కొదవే లేదు.ఇక వరకట్నం ఇవ్వలేని పరిస్థితిలో ఇచ్చినా చాలక ఇబ్బందులు పెడుతున్న భర్త అత్తా మామల పోరు తట్టుకోలేక ఆత్మహత్యలు పాల్పడుతున్న అమ్మాయిల సంఖ్యకు కొదవ లేదు.వరకట్నాలను పూర్తిగా అరికట్టి తద్వారా ఆడపిల్లలను రక్షించడం కొరకు ప్రజల్లో అవేర్నెస్ కల్పించడం కొరకు లా చదివి గత పది సంవత్సరాల నుండి తెలంగాణా వ్యాప్తంగా అవిరల కృషి చేస్తున్నారు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన కుమ్మజెల్ల రాంబాబు.ఈ సంధ్బంగా తొలి అక్షరం పర్వతగిరి మండల జర్నలిస్ట్ తో ముఖముఖీ కార్యక్రమంలో కుమ్మజెల్ల రాంబాబు వరకట్న సమస్యల పై తన అభిప్రాయాన్ని తెలియజేశారు.చదువు వరకట్న సమస్య ను ఏమాత్రం తగ్గించలేక పోగా ఇంకా పెరిగేలా చేస్తోంది.ఒక ఇంట్లో ఉన్న అన్నా తమ్ముళ్లలో ఎంత ఎక్కువ చదివితే అంత ఎక్కువ కట్నం డిమాండ్ చేస్తున్నారు.అమ్మాయిలు ఎంత ఎక్కువ చదువుకుంటే అంతే చదివిన వ్యక్తిని తీసుకొని రావలసి ఉంటుంది కాబట్టి అమ్మాయి చదువు కూడా వరకట్న సమస్యను పెంచుతోంది.ఉద్యోగం వరకట్న సమస్యను ఇంకా తీవ్రం చేసింది.ఒక ఉద్యోగస్తుడికి వరకట్నం తీసుకోకున్నా తనకొచ్చే ఆర్థిక సమస్య ఏమి ఉండదు.కానీ తను తీసుకునే కట్న కానుకలు తన స్టేటస్ సింబల్ గా భావిస్తూ డిమాండ్ చేసి మరీ విపరీతంగా కట్నాలు తీసుకుంటున్నారు ఉద్యోగస్తులు. సిగ్గు పడవలసిన విషయం ఏమిటంటే విద్యా బుద్ధులు నేర్పే ఉపాధ్యాయులు,చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు,న్యాయాన్యాయాలు తెలిసిన లాయర్లతో సహా తీర్పు చెప్పాల్సిన న్యాయ మూర్తులు కూడా వరకట్నం కొరకు మహిళలను ఇబ్బందులు పెడుతున్న దారుణమైన సమాజంలో మనం నివసిస్తున్నాము.వ్యాపారస్తులు తమ సంపాదనను దర్పాన్ని ప్రదర్శించడానికి పెళ్లిళ్లలో విపరీతంగా ఖర్చును పెట్టి తద్వారా పెళ్లిళ్లలో తమ పలుకు బడి చాటుకోవడం కొరకు ప్రయత్నం చేస్తున్నారు.అలా విపరీతంగా పెట్టే ఖర్చును అమ్మాయి తల్లీ తండ్రులపై వెయ్యడం ద్వారా వరకట్నం కోట్లల్లో తీసుకుంటున్నారు.రైతు ఆత్మహత్య లకు కారణం అప్పులు, ఆ



అప్పులకు ప్రధాన కారణం వరకట్నం.ఓ ఆడబిడ్డ పెళ్లికి ఇచ్చే కట్న కానుకలు, పెళ్లికి చేసే ఖర్చులు రైతులకు తీర్చలేని భారంగా మారి, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు తెలంగాణాలో చాలా మంది ఉన్నారు.దీనికి పరిష్కారం ప్రభుత్వం ఓ లక్ష రూపాయలు తల్లీ తండ్రులకు బదులు తాము ఇవ్వడం కాదు.ప్రజలకు వరకట్నాలపై అవగాహన కలిగించి చట్టాన్ని పకడ్బందీగా అమలు చెయ్యాలి తప్ప దొంగతనాలను అరికట్టలేక వాటిని చట్టభద్దం చేసినట్టు ఉంది ఈ ప్రభుత్వ చర్య. ఇక ఉద్యోగులు చట్టాన్ని దిక్కరించి బహిరంగంగా కట్నాలు కానుకలు తీసుకున్నప్పుడు సామాన్యులను అరికట్టడం సాధ్యం కాదు.అందుకని ఉద్యోగస్తులు వరకట్నం తీసుకుంటే వారిని ఉద్యోగం నుండి వెంటనే తొలగించి ఆ ఉద్యోగిని శిక్షించాలి.అందుకొరకు ఒక ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి అమలు చెయ్యాలి.ప్రభుత్వం తరుపున ఇచ్చే స్కాలర్ షిప్ వరకట్నం తీసుకునే విద్యార్థులకు ఇవ్వొద్దు.లేదా ముందే వారితో వరకట్నం తీసుకోమని ఒప్పందం చేసుకోవాలి.తల్లీ తండ్రులు ఆడ,మగ అనే వ్యత్యాసం లేకుండా సమానత్వంతో పెంచడం వారికి ఆస్థిలో సమాన వాటా కల్పించడంతో పాటు,తల్లీ తండ్రులను పోషించడంలో కూడా కొడుకులతో పాటు, సమాన భాద్యత ఉన్నప్పుడు మాత్రమే వరకట్న సమస్యకు ముగింపు పలకడం సాధ్యం ఔతుంది.

---

## ఎస్జీటీ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన మహిళ కానిస్టేబుల్ దీప్తి

**- టేకుమట్ల పోలీస్ స్టేషన్ ఆమెకు ఘన సత్కారం**

**తొలి అక్షరం/టేకుమట్ల,అక్టోబర్ 18:** టేకుమట్ల పోలీస్ స్టేషన్లో 2020 బ్యాచ్ కి చెందిన డి. దీప్తి మూడు సంవత్సరాలుగా కానిస్టేబుల్ గా విధులునిర్వహిస్తునే ఇటీవల డీఎస్సీ ఎంపికలో ఎస్జిటి ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించి శుక్రవారం కానిస్టేబుల్ గా రిలీవ్ అయిన సందర్భంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్లో ఆమెకు ఎస్సై గోగికారి ప్రసాద్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయు రాలుగా ఎంపికైనందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ కుమారస్వామి, కానిస్టేబుల్ సుమన్, లవ కుమార్ వెంకటేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.




---

# సర్కార్బడులలో కొలువుతీరిన కొత్త టీచర్లు

**- కొత్త టీచర్ల సందడితో నిండుగా సర్కార్బడులు**

**- సబ్జెక్టుల వారిగా టీచర్ల కొరత దాదాపు తీరినట్లే**

**- బోధన అభ్యసనకు మౌలిక వసతుల రూపకల్పన**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్18:** చాలా సంవత్సరాల తర్వాత ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల నియమాకాలు ప్రస్తుతం పూర్తి కావడంతో కొత్త టీచర్లు సర్కార్బడులో కొలువుతీరి విద్యాబోధన కొనసాగిస్తుండడంతో బడులన్నీ దాదాపుగా విషయ బోధకులతో పాత తరం కలగోల్పుగా కొత్తతరం సమన్వయంగా ప్రభుత్వ బడులు రాబోవు కాలంలో ఆధునికతను ఉపయోగించుకుని విద్యాబోధనలో ప్రభుత్వ బడులు పురోగమించగలవని ఆశాభావాన్ని ఉపాధ్యాయ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలలోకి ఉపాధ్యాయుల కొరత దాదాపు తీరడంతో భోధన అనుభవము ఉన్నత విద్యార్హతలు కలిగినటువంటి అత్యున్నతమైన ఉపాధ్యాయులతో సర్కార్బడులు పూర్తిస్థాయిలో ఉండడం వల్ల ఇక మిగిలింది స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల పరిధిలోని విద్యార్థులు,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉచిత సౌకర్యాలతో అన్ని విధాల విద్యార్థులకు విద్యానిధించేటువంటి ప్రభుత్వ పాఠశాల వైపు దృష్టి సారించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను చేపట్టే చేపట్టినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలోనే ప్రభుత్వ వివిధ యాజమాన్యాల కింద ఉన్న పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో కొత్త ఉపాధ్యాయ నియమకాలు కూడా చేపట్టడం జరిగిందంటరు.వచ్చే విద్యా సంవత్సరంలోపే ప్రభుత్వ పాఠశాలలో భారీ సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల సంఖ్య తో కూడా గణనీయమైన మార్పులు రావచ్చని ఆశాభావం ఉపాధ్యాయ వర్గాలు వ్యక్తం చేస్తుండడం గమనార్హం. గతంతో పోలిస్తే ప్రభుత్వ బడిలో విద్యాబోధనలో అభ్యసన సామర్థ్యాలు లక్ష్యాల సాధనలో విద్యార్థులకు ఉపయోగపడేటువంటి అనేక రకములైన సాంకేతికపరమైనటువంటి డిజిటల్ రూపకల్పంలో విద్యాబోధన గావించేందుకు



ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలలో మౌలికస్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నడంతో ప్రభుత్వ బడులు గత వైభవాన్ని తిరిగి పొందుతాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నవారు లేకపోలేదు. ఆధునికతో కూడినటువంటి పరిజ్ఞానం కలిగినటువంటి నేటి ఆధునిక జీవనంలో విద్యాబోధనకు అవసరమైనటువంటి బోధనాభ్యసనాన్ని సఫలీకృతం చేయడానికి సులభంగా అన్ని రకాల విద్యార్థులు అభ్యసనను గావించేందుకు ప్రభుత్వ పాఠశాల లో పర్యవేక్షకులతో నిరంతరం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అనేక కార్యక్రమాల రూపకల్పన కూడా విద్యాశాఖ చేపట్టనున్నది.ఇప్పటికే బోధన అభ్యసనలో భాగంగా అనేక మార్పులు చేర్పులు చేపట్టిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తరగతి కనీస సామర్థులపై దృష్టి సారించి గత విద్యా సంవత్సరం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ (ఫండమెంటల్ లిట్రసీ అండ్ న్యూమరసీ)తొలిమెట్టు కార్యక్రమాన్ని ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ప్రారంభించినప్పటికీ ఉన్నత పాఠశాల తరగతిలో ఉన్నతి అనే అభ్యాసాభివృద్ధి కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి వరకు రూపకల్పన చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం స్వల్ప మార్పులతో బోధన అభ్యసన కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తుండడం విశేషం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంగానే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో టీచర్లు కొరత లేకుండా చేసిన క్రమంలో అదేవిధంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నిర్దిష్టమైన విధానాలతో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే విధంగా ఆదర్శ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల నిర్వహణ ద్వారా స్థానికంగా ఉన్నటువంటి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చదువుకునేలా నిర్దిష్టమైన కార్యచరణతో స్థానికంగా ఉన్న విద్యావేత్తలు ప్రముఖులు వివిధ వర్గాల వారితోపాటు రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ ఉపాధ్యాయుల సహకారంతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా రానున్న రోజుల్లో గణనీయంగా టీచర్ల కొరత లేకుండా విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి స్వారిస్తుండడం ఈ క్రమంలోనే సర్కార్బడులో టీచర్ల కొలువులతో పాటు బోధన అభ్యసన రూపకల్పనలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడినటువంటి విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్న విభిన్న వాదనలు వినబడుతున్నాయి ఏదేమైనా ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అన్ని సౌకర్యాలతో ఉచిత విద్యాబోధనను అన్ని వర్గాల వారికి అందుకునేలా ఉపాధ్యాయుల సమిష్టి బాధ్యత విద్యార్థులకు నైపుణ్యతతో కూడినటువంటి విలువలు కలిగినటువంటి విద్యను అందించేందుకు విద్యా వ్యవస్థను పటిష్టపరిచి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ప్రస్తుత ఉపాధ్యాయులతో పాటు నూతనంగా కొలుతీరును ఉపాధ్యాయులు కూడా కృషి చేసేందుకు సన్నద్ధమవుతుండడంతో సర్కార్ బడుల వైపు విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల్ని చేర్పించేందుకు సిద్ధంగా ఉంటారనడంలో అతిశక్తి లేదు. **(దాడిశెట్టి శ్యామ్ కుమార్)**

